**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 05 మే, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి నిన్న (4 మే) వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం రెండింటిలోనూ ప్రాథమిక స్థాయిలో విద్యా భోధనకు అవసరమైన చర్యల నిమిత్తం...**

**ఆర్యా!**

రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టి ఇంగ్లీషు మీడియంలోనే చదువు చెప్పాలన్న ప్రభుత్వ జి.వో.ను రద్దు చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని సవరించుకొని ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం రెండింటిలోనూ ప్రాథమిక స్థాయిలో విద్యా భోధనకు పూనుకోవాలని కోరుతున్నాము.

నిర్బంధంగా ఇంగ్లీషు మీడియం పెట్టడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. స్కూలులో విద్యార్థులు చేరేటప్పుడు ఏ మీడియంలో చదవాలో నిర్ణయించుకునే హక్కు వాళ్ళకుండాలి. తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో దేన్నైనా ఎంచుకునే స్వేచ్ఛ తల్లిదండ్రులకు, పిల్లలకు ఉంది. హైకోర్టు తీర్పుకు భిన్నంగా సచివాలయాలలో సర్వే నిర్వహించి ఇంగ్లీషు మీడియాన్నే కొనసాగిస్తామని చెప్పడం సరైంది కాదు. హైకోర్టు తీర్పుకనుగుణంగా రెండు మాధ్యమాలను కొనసాగించాలని కోరుతున్నాము.

మనది ఫెడరల్ రాజ్యాంగం, వివిధ జాతులకు, భాషలకు సమాన హోదా రాజ్యాంగం ఇచ్చింది. మాతృభాషలో విద్యా భోధన ప్రాథమిక స్థాయిలో ఉండాలని రాజ్యాంగం కోరింది. తల్లిభాష ద్వారా పిల్లలకు అధ్యయనంపై పట్టు వస్తుందని అనేక అధ్యయనాలు నిగ్గుతేల్చాయి. విద్యా విజ్ఞానానికి భూమిక తల్లిభాష కనుక మాతృభాషలో విద్యా భోధన విధానంగా స్వాతంత్ర్యానంతరం అమలు జరుగుతూ వచ్చింది. ఇంగ్లీషు మీడియంలో విద్యా భోధన చదవదల్చుకున్నవారికి ఆ అవకాశం కల్పించడంలో ఎవరికి అభ్యంతరం ఉండక్కర్లేదు. కానీ మాతృభాషలో విద్యావకాశానికి హక్కును నిరాకరించకూడదు.

కనుక రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో తెలుగు మీడియం అవకాశం కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

పి. మధు

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి